నిజామాబాద్ | కామారెడ్డి వార్త

# మిల్లింగ్ "మాయ"

- రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యం
- లేవి అందజేతలో తాత్సారం
- గడువు దాటిన స్పందన కరవు
- కామారెడ్డిలో యాభై శాతమే
- సేకరణ ధాన్యం పక్కదారి
- అధికారుల మొద్దునిద్ర
- మంత్రి హెచ్చరికలతో గుబులు

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాత వార్త**


కస్టమ్ మిల్లింగ్ రైస్ అందించడంలో వైఫల్యం కనిపిస్తోంది. గడువులోగా సిఎంఆర్ అందించాలి. లేదంటే అధికారులే బాధ్యులు అవుతారు. టాస్క్ ఫోర్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు చేస్తాయి. స్వయంగా నేను సైతం జిల్లాల్లో తనిఖీలు చేస్తాను. తప్పులు జరిగితే దండన తప్పదు. పౌరసరఫరాల సంస్థ అధికారులతో నవంబర్ 25న హైదరాబాద్‌లోని ఏంహెచ్‌ఆర్‌డిలో జరిగిన సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్ హెచ్చరిక ఇది.

మంత్రి ఇలా మాట్లాడడానికి బలమైన కారణాలే ఉన్నాయి. రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యంతో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవస్థ దారుణంగా తయారవుతుంది. అడుగడుగునా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అమలులో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వ ఖజానాకు దండిగా గండి పడుతుంది. ఈ పరిస్థితుల్లో మంత్రి దిద్దుబాటు చర్యలకు దిగారు. దీంతో జిల్లా రైస్ మిల్లర్ల గుండెల్లో గుబులు మొదలయింది.

**పరిస్థితి చూస్తే:**

ఉమ్మడి జిల్లాలో దాదాపు ఆరు లక్షల వరకు రైతులు ఉన్నారు. పంటకు రమారమి 20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య దిగుబడులు రాగా, నిజామాబాద్ పరిధిలో పంటకు 12లక్షల మెట్రిక్ టన్నులు, కామారెడ్డి పరిధిలో 9లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో రేషన్ బియ్యం కోసం నెలకు 3900మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉంటుంది. ఈ పీడీఎస్ బియ్యం కోసం ప్రభుత్వం 12లక్షల లక్షల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తోంది.

ఇలా సేకరించిన ధాన్యాన్ని లేవి కింద బియ్యంగా మార్చి ఇచ్చేందుకు రైస్ మిల్లులకు తరలిస్తోంది. లేవి కేటాయింపుల కింద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని సుమారు 400 రైస్ మిల్లులు బియ్యం అందించాలి. బియ్యంగా మార్చినందుకు ప్రభుత్వం మిల్లర్లకు కమీషన్ ఇస్తుంది. అయితే ఇలా అందించడానికి 45రోజుల నిర్ణీత గడువు ఉంటుంది. ఇక్కడే మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు.



గత వర్షాకాలం పంట ధాన్యం కేటాయింపులు ఇప్పటికీ ప్రభుత్వానికి తిరిగి ఇవ్వలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, జూన్, సెప్టెంబర్‌లలో గడువు పెంచి, గత నవంబర్ 30 వరకు డెడ్ లైన్ విధించారు. అయినా మిల్లర్లు స్పందించకుండా, లేవి అందించడం లేదు.

**నిబంధనలు గాలికొదిలి:**

లేవి కింద ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మిల్లర్లు వ్యాపారానికి వాడుకుంటున్నారు. బియ్యం చేసి, బహిరంగ మార్కెట్లో అమ్ముతున్నారు. లేదంటే ఇందులోని గ్రేడ్ వన్ ధాన్యం వేరు చేసి, పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్నిసార్లు బ్యాంకుల్లో తనఖా పెట్టి, లోన్లు తీస్తున్నారు. ఆ తర్వత అమ్మేసి, లేని ధాన్యం ఉన్నట్టు చూపించి బ్యాంకులకు టోకరా వేస్తున్నారు. లేవీ బియ్యం అందించేందుకు నాణ్యతలేని, రీసైక్లింగ్ చేసినా, రేషన్ షాపుల్లో, లబ్దిదారుల నుంచి అక్రమంగా సేకరించిన బియ్యాన్ని లేవి కింద ప్రభుత్వానికి అప్పగిస్తున్నారు. ఈ అక్రమ తంతు జరిగే వరకు చాలా సమయం తీసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వానికి లేవి బియ్యం అందజేత ఆలస్యం అవుతుంది. ఫలితంగా సీఎంఆర్, పీడీఎస్ వ్యవస్థకు తూట్లు పడుతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూరుతోంది. ఇలాంటి అక్రమాలపై పత్రికల్లో వార్తలు రావడం, పలు పిర్యాదులు అందడంతో మంత్రి గంగుల కమలాకర్ రంగంలోకి దిగారు. అక్రమార్కుల భరతం పట్టేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఈ కోవలోనే సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, హెచ్చరికలు చేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని ధాన్యం, బియ్యం స్మగ్లర్లలో వణుకు మొదలైంది.

**సగంతో సరి:**

కామారెడ్డి జిల్లా పరిధిలో నవంబర్ 25నాటికి 3,24,058 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా కేవలం 1,72, 714 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే మిల్లింగ్ చేశారు. ఇంకా 1,51,344 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లింగ్ చేయాల్సి ఉంది. అంటే 53%మిల్లింగ్ జరిగి 47% మిగిలిపోయింది. నిజామాబాద్ జిల్లా పరిధిలో ఇప్పటి వరకు కేటాయించిన ధాన్యంలో సుమారు ఎనభై శాతం మిల్లింగ్ జరిగింది. మరో ఇరవై శాతం మిల్లింగ్ జరగాల్సి ఉంది. ఇప్పటికే మిల్లింగ్ గడువు ముగిసింది. అయినా అధికారులు చర్యలకు దిగకపోవడం విమర్శలకు దారితీస్తోంది. మిల్లర్లతో అధికారుల మిలాఖాతే దీనికి కారణమనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మంత్రి హెచ్చరికలతోనైనా మిల్లర్లలో మార్పు వస్తుందో, లేదంటే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తారో వేచి చూడాల్సిందే.

## రైతు సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రం

**బాన్సువాడ నవంబర్ 30 ప్రభాతవార్త**

రైతు సమస్యలపై బుధవారం స్థానిక ఆర్డిఓ కు వినతి సమర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ఉదయం అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి అక్కడి నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సమర్పించారు. ఈ సందర్భంగా బాన్సుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల బాలరాజు మాట్లాడుతూ ధరణి పోర్టల్ రద్దుచేసి న్యాయం చేయాలి అదేవిధంగా తెరాస పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా లక్షల పూర్ణ ఆఫీస్ ఏకకాలంలో మాఫీ చేయాలని రైతుబంధు రైతు బీమా పోడు భూములు వివాదాస్పద భూములు సమస్యలపై వెంటనే గ్రామ సభలు నిర్వహించి పరిష్కరించాలని కోరారు .206 అడవి హక్కు చట్టాన్ని అమలు చేసి అర్హులైన వారికి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలి దాన్యం కొనుగోలులో తరుగు పేరుతో మిల్లర్లు చేస్తున్న మోసాల పై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలి అన్నారు .వీటి సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంతటి కార్యానికైనా వెనుకాడే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి గణేష్, అజీమ్ ,శేఖర్ రెడ్డి, నసురుల్లాబాద్ సర్పంచ్ సాయిలు ,నందు పటేల్ ,యూసఫ్ ,శివప్రసాద్ పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేను కలిసిన టీఆర్ఎస్ నాయకులు



**డొంకేశ్వర్ ప్రభాతవార్త**

హైదరాబాదు లో ఆర్మూర్ ఏంఎల్ఏ నిజామాబాద్ టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పీయూసి చెర్మెన్ జీవన్ రెడ్డిని డొంకేశ్వర్ టీ అర్ ఎస్ నాయకులు నాయకుడి చందు పొగరి సంజీవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి డొంకేశ్వర్‌లో రెండు మైనార్టీ సంఘ భావనలు ఇతర కుల సంఘా భవనాలు కు నిధులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దీనికి సానుకూలంగా స్పందించిన ఎం ల్ ఏ జీవన్ రెడ్డి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఏంఆర్ఓను కలిసిన నాయకులు



**డొంకేశ్వర్ ప్రభాత వార్త,:**

డొంకేశ్వర్ మండలం దత్తపూర్ కి చెందిన నాయకులు నూతనగా ఏర్పడిన డొంకేశ్వర్ మండల ఎంఆర్ఓ రవీందర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో.దత్తాపూర్ ఉప సర్పంచ్ దిలీప్, మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, ఎన్న రాజు, సుంకరి రాజు,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**బాన్సువాడ రూరల్ 30 ప్రభాతవార్త**

కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ వెంకటరమణ. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ నాయకులు ప్రభుత్వం అమలు పరస్తున్న మేలు ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన వంటలు చేసి విద్యార్థులకు వడ్డిస్తున్న తీరుపై సర్పంచ్ సంతోషం వ్యక్తపరిచారు. ఈ పరిశీలన కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ,ఉపద్యాయులు, పాఠశాల ఉద్య కమిటీ చైర్మన్ విద్యార్థులు కలిసి సహపక్తి భోజనం చేయడం జరిగింది. వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు రాజు, విజయ లక్ష్మి, సౌజన్య, చెందర్, ప్రసాద్, అంజయ్య, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



# జనం మెచ్చిన నేత కేసీఆర్

- ఎదురు.. బెదురేలేని లేని ఉక్కు నేత కేసీఆర్
- ఆయన పేరు వింటేనే కాంగ్రెస్, బీజేపీలకు వణుకు
- మళ్లీ మళ్లీ విజయం టీఆర్ఎస్‌దే
- పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్, ప్రభాతవార్త నవంబర్30:**

ఉద్యమ నేతగా స్వరాష్ట్రాన్ని సాధించి ఆరు దశాబ్దాల కలను సాకారం చేసిన తెలంగాణ జాతిపిత, ముఖ్యమంత్రి గా ర్రాష్టాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న అభివృద్ధి ప్రధాత కేసీఆర్ అని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అభివర్ణించారు. "సకలజనం మెచ్చిన నేత కేసీఆర్. రాజకీయంగా ఎదురు,బెదురేలేని లేని ఉక్కు నేత కేసీఆర్. ఆయన పేరు వింటేనే కాంగ్రెస్, బీజేపీలకు వణుకు పుడుతుంది. ఆయన సంస్కారం ముందు ప్రత్యర్థులు తలదించుకుంటారు. ప్రజలంతా కేసీఆర్ కీ వెన్నుదన్నుగా ఉన్నారు. మళ్లీ మళ్లీ విజయం టీఆర్ ఎస్ దే. ఈసారి ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి విజయం సాధించి కేసీఆర్ చరిత్ర సృష్టించడం ఖాయం. కేసీఆర్ కాకుండా ఏ పార్టీ వచ్చినా ఉచిత పథకాలకు ఉప్పు పాతర వేస్తారు. పేదవర్గాల నోట్లో మట్టి కొడతారు. ఎనిమిదేళ్ల తరువాత తెలంగాణ ద్రోహులు ఎంట్రీ ఇస్తున్నారు. తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి కాంగ్రెస్, బీజేపీల పట్ల అప్రమత్తంగా ఉండాలి. స్వరాష్ట్రమైన తరువాత దేశమే విస్తుపోయేలా తెలంగాణ అభివృద్ధి సాధిస్తున్నది. ప్రతీ ఇంట్లో సంక్షేమ వెలుగులు ప్రసరిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. నందిపేట్ మండల కేంద్రంలోని నాయకపోడు సంఘం సభ్యులు పెద్ద ఎత్తున బుధవారం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో టీఆర్ ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ లోని బంజారహిల్స్ రోడ్ నెం12 -మినిస్టర్ క్వార్టర్స్ లో గల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గులాబీ తీర్థం పుచ్చుకున్న సందర్భంగా నాయకపోడు సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం లో అద్భుతమైన ప్రగతి సాధించేలా గొప్పగా పాలిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ ప్రగతిశీలక ఆలోచనా విధానం పట్ల తామంతా ఆకర్షితులమై ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే జీవనన్న నాయకత్వంలో పని చేయాలని టీఆర్ ఎస్ లో చేరినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలనతో ప్రతీ పల్లెకూ అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. నేడు యావత్తు దేశం తెలంగాణ వైపు చూస్తున్నది. కేసీఆర్ వంటి ప్రగతి శీలక ముఖ్యమంత్రి దేశంలోనే లేరు. అధికారానికి మానవీయతను జోడించి ఆయన పాలన సాగిస్తున్నారు అని జీవన్ రెడ్డి చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాకారమవుతుందని ప్రజల విశ్వాసమన్నారు. కేసిఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఏడాదికి ఎకరానికి రూ.10 వేల చొప్పున పెట్టుబడి సమకూర్చే రైతు బంధు, ఏ కారణం చేతనైనా రైతు చనిపోతే ఆ కుటుంబానికి రూ.5లక్షల చొప్పున పరిహారం చెల్లించే రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, దళిత వర్గాల బతుకుల్లో వెలుగులు నింపుతున్న దళితబంధు, చేనేతబంధు, గిరిజన రిజర్వేషన్లు, పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్లు చేసే కళ్యాణ లక్ష్మి, కేసిఆర్ కిట్, చితికి పోయిన కుల వృత్తులకు ప్రాణంపోసే పథకాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ఏర్పాటు, ప్రజలందరికీ అత్యాధునిక వైద్య సేవలు, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ మంచినీటి సరఫరా- ఇలా ఎన్నో వినూత్నమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణను అభివృద్ధి రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ ది అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## యువతకు ఆదర్శం పోచారం భాస్కరుడు

**బాన్సువాడ నవంబర్ 30 ప్రభాతవార్త**

బాన్సువాడ నియోజవర్గ నిరుద్యోగ యువతకు పోచారం భాస్కరుడు ఆదర్శంగా నిలుస్తున్నారు. పివిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఉద్యోగ పరీక్షలో అర్హత సాధించిన ఉద్యోగ ఆశావాహులకు ముఖ్య , మీ అందరికోసం మన ప్రియతమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గా" శ్రీ" పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి చైర్మన్ గా" శ్రీ" పోచారం భాస్కర్ రెడ్డి దేహదారుఢ్య పరీక్షల కోసం రన్నింగ్,లాంగ్ జంప్,షార్ట్ పుట్ లకు వర్ని,బాన్సువాడ లలో ఏర్పాట్లు చేయడం జరిగింది.బాన్సువాడ కోచింగ్ సెంటర్ వాళ్లకు భారత్ గార్డెన్స్ వెనకాల శంబురెడ్డి అపార్ట్మెంట్ పక్కన వెంచర్ లోరుద్రుర్ కోచింగ్ సెంటర్ వాళ్లకు వర్ని మండల కేంద్రము వడ్డేపల్లి స్కూల్ గ్రౌండ్ లో మీకు సూచనలను చేయడానికి ప్రత్యేక సిబ్బంది మరియు పిటి టీచర్లు అందుబాటులో ఉంటారు.

## భారతీయ జనతా పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**నసురుల్లాబాద్ నవంబర్ 30 (ప్రభాతవార్త)**

నసుల్లాబాద్ పరిధిలో మైలారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు మల్లాది రెడ్డి సమావేశంలో నిర్వహించారు అనుముజిపేట్ పోతంగల్ మండలాలుగా ప్రకటించిన స్పీకర్ పోచారం అదేవిధంగా పెద్ద మనసుతో ఆలోచించి బాన్సువాడను జిల్లాగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు జిల్లాగా కృషి చేయాలని డిమాండ్ చేయుచున్నాము లేనియెడల భవిష్యత్తులో నూటికి నూరు శాతం తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రాబోతుంది వచ్చిన తర్వాత బాన్సువాడ గడ్డమీద జిల్లా కేంద్రంగా కృషి చేయగలము కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చందూరి హనుమండ్లు అసెంబ్లీ కోకోనర్ భూపాల్ రెడ్డి కోటగిరి మండల అధ్యక్షులు కాపుగాండ్ల శ్రీనివాస్ బీర్కూరు మండల అధ్యక్షులు వర్ని మండల అధ్యక్షులు ఎల్టం శంకర్ సాయికిరణ్ వడ్ల సతీష్ మేకల రామన్న పెరిక రాములు గంగాధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# నా భూమి కబ్జాకు యత్నాలు

- ప్రభుత్వ భూమి సైతం కబ్జా
- భూపట్టా ఉన్న నాపై వేధింపులు
- ధరణిలో కూడా భూమి నమోదు
- దళితుడైన నాపై కుట్రలు
- కబ్జా కట్టడాలను కోర్టు కూల్చమంది
- ఉమెన్స్ కాలేజ్ యాజమాన్యానికి సంబంధం లేదు
- అధికారులు న్యాయం చేయాలి
- మీడియాతో మాజీ కార్పొరేటర్ సహదేవ్



**నిజామాబాద్ సిటీ, ప్రభాతవార్త, నవంబరు 30**

"దళితుడినైన నేను నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ శివారులో 2017లో భూమి కొనుగోలు చేశాను. నా వ్యాపార అవసరాల కోసం 3/ఆ అనే సర్వే నంబరు పైనున్న ఈ 2ఎకరాల భూమిని నిజామాబాద్ నగరం పూలాంగ్‌కు చెందిన కే.మధుసూదన్ గౌడ్ నుంచి కొనుగోలు చేశాను. అప్పుడే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ సైతం చేసుకున్నాను. ధరణి పోర్టల్‌లో సైతం 3/ఆ సర్వేనెంబర్ గల భూమి నా పేరుపై నమోదై ఉంది. ప్రస్తుతం ఇన్కమ్బరెన్స్ (ఈసీ) సర్టిఫికెట్లో సైతం నా పేరే చూపిస్తుంది. నేను కొనుగోలు చేసిన స్థలాన్ని అభివృద్ధి చేసి, వ్యాపార అవసరాల కోసం వినియోగంలోకి తేవాలని పనులు ప్రారంభం చేద్దామని పూనుకున్నాను. కానీ నేను కొనుగోలు చేసిన స్థలం మాదేనని ఉమెన్స్ కాలేజ్ యాజమాన్యం నన్ను వేధిస్తోంది. అనవసర కేసులు వేస్తూ, నన్ను మానసికంగా కృంగదీస్తుంది. నేను కొనుగోలు చేసిన భూమిలోకి చొచ్చుకొచ్చి, నా భూమి కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా నా పక్కనున్న మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ స్థలం సైతం కాలేజీ యాజమాన్యం కబ్జా చేసింది. అక్రమంగా మడిగేల నిర్మాణం చేసి, ప్రైవేట్ వ్యక్తులకు అక్రమంగా అద్దెకు సైతం ఇచ్చారు. కాలేజీ పక్కనే నా భూమి ఉండటం నాకు శాపంగా మారింది. దీంతో న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కాను. ప్రభుత్వ స్థలంలోని అక్రమ కట్టడాలను కూల్చి వేయాలని, స్థానిక మున్సిపల్ అధికారులకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ విషయమై మా న్యాయవాది తుల గంగాధర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలీసు రక్షణ కోరారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఈ కేసు విషయంలో నిజామాబాద్ నగరంలోని మూడో పోలీసు స్టేషన్‌లో కేసు సైతం నమోదు చేసినట్టు అధికారులు బుధవారం కోర్టులో తెలిపారు. ఇకనైనా జిల్లా యంత్రాంగం మేలుకొని, ఉమెన్స్ కాలేజీ యాజమాన్యం కబ్జా చేసిన రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి. తను కొనుగోలు చేసిన భూమికి సైతం ప్రభుత్వ నిబంధనల మేరకు హద్దులు చూపించి, సత్వర న్యాయం చేయాలి. లేదంటే తన కుటుంబ జీవన ఆధారమైన గోనె సంచుల వ్యాపారం దెబ్బతినే పరిస్థితులు వచ్చాయి. కుటుంబం రొడ్డునపడే దుస్థితి నెలకొంది" అంటూ దళిత సంఘాల నాయకుడు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ జీ.సహదేవ్, తన న్యాయ వాది తుల గంగాధర్‌తో కలిసి నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బుధవారం విలేకరులతో అవేదన చెందారు.

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ



**నసురుల్లాబాద్ నవంబర్ 30**

**(ప్రభాతవార్త)**

నసురుల్లాబాద్ మండల కేంద్రములోని బుధవారం రోజున ఉన్నత పాఠశాల లోని భవిత సెంటర్ నందు మండల పరిధిలోని విద్యార్థులకు ఫిజియో తెరపిస్ట్ డాక్టర్ గంగాధర్ విద్యర్థులకు ఫిజీయో థెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హనుమన్ సార్ నాగలక్ష్మి పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



**మద్నూర్ ప్రభాతవార్త**

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ధరణి పోర్టల్ రద్దు చేయాలని, ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని,పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని అన్ని నియోజకవర్గాల్లో నిరసన దీక్షలు చేస్తున్న సందర్భంగా ఈరోజు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిరసన దీక్ష లో పాల్గొన్న పిసిసి డెలిగేట్ జైపాల్ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంగారాం, పిసిసి డెలిగేట్ విఠల్ రెడ్డి,కామారెడ్డి జిల్లా యువజన అద్యక్షులు గజు పటేల్, జుక్కల్ జెడ్పీటీసీ దాదా రావు పటేల్,మద్నూర్ మండల అద్యక్షులు రమేష్, నాగ్ నాథ్ బిచ్కుంద మండల అధ్యక్షులు దర్పల్ గంగాధర్ నిజాంసాగర్ మండల అద్యక్షులు రవీందర్, పిట్లం మండల అద్యక్షులు హన్నండ్లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా స్థాయిలో ఏర్గట్ల విద్యార్థుల ప్రతిభ



**ఎర్గట్ల ప్రభాతవార్త :**

నిజామాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్- 2022లో పాల్గొన్న విద్యార్థులు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిరుద్దీన్ మాట్లా డుతూ జడ్పీహెచ్ఎస్ ఎర్గట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినిలు రుచిత, చరణ్య, సంవిద, రష్మిత పాల్గొనడం జరిగింది. వీరిలో రుచిత, చరణ్య లకు ప్రాజెక్టు చెందిన జిల్లా స్థాయి బహుమతి గెలుపొందడం జరిగింది. వీరికి భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు రాజశేఖర్ గైడ్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఇబ్రహీంపట్నం నరేష్, ప్రధానోపాధ్యాయులు మునిరొద్దీన్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, అభినందించారు. వీరికి ప్రోత్సాహకంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీధర్ 500 రూపాయల నగదు బహుమతి అందించడం జరిగింది.

## ఎల్‌వోసీ చెక్కు అందజేత



**నందిపేట ప్రభాతవార్త:**

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన చికిత్స పొందలేని ఒక వ్యక్తికి పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అండగా నిలిచి వైద్య సహాయానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక తోడ్పాటునందించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం డొంకేశ్వర్ మండల కేంద్రానికి చెందిన టీ. మహేందర్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. కాగా వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డిని ఆశ్రయించారు. వెంటనే ఆయన సీఎం ఆర్ ఎఫ్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి రెండు లక్షల రూపాయల ఎల్ వో సీని మంజూరు చేయించారు. జీవన్ రెడ్డి బుధవారం ఎల్ వో సీ చెక్కును అందజేశారు. మహేందర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎల్ వో సీ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు , వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## రైతు ఉత్పత్తిదారుల కమిటీ సమావేశం



**మద్నూర్ ప్రభాతవార్త**

మద్నూర్ మండల కేంద్రం లో నాబార్డ్ సహకారంతో నాబ్కాన్స్ ఆధ్వర్యంలో సెంట్రల్ సెక్టార్ స్కీం అమలులో భాగంగా నేడు మద్నూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నగేష్ గారు డిడిఎం (నాబార్డ్ ),గోపాల్ క్రిష్ణ గోకుల్ ( మార్కెటింగ్ ఆఫీసర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా),డా.విజయ్ కుమార్ (వెటర్నరీ డాక్టర్), థామస్ మోడి (ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ నాబ్కాన్స్) సయ్యద్ యూసుఫ్ (కన్సల్టెంట్ నాబ్కాన్స్)కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సహస్ర డిపాజిట్ పథకంపై అత్యధిక వడ్డీ



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

సహస్ర డిపాజిట్ పథకంపై అత్యధిక వడ్డీ అందించడం జరుగుతుందని మండలంలోని పెద్ద మల్లారెడ్డి ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ బ్యాంక్ మేనేజర్ రవీందర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కో-ఆపరేటివ్ బ్యాంకు ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సహస్ర డిపాజిట్ పథకం ప్రవేశపెట్టినట్లు,ఈ పథకంలో భాగంగా 1000 రోజులు నగదును ఫిక్స్ డిపాజిట్ చేసినందుకుగాను మిగతా బ్యాంకుల కన్నా అత్యధికంగా 7.25%, సీనియర్ సిటిజన్ కి 7.75% వడ్డీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యా, గృహ, వాహన రుణాలు, స్వల్ప కాలిక దీర్ఘకాలికరణాలు, అందించడం జరుగుతుందని, బంగారంపై గ్రాముకు 3500 అందించడం జరుగుతుందని, మరిన్ని వివరాలకు బ్యాంకును సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ క్యాషియర్ పురం రాకేష్,సిబ్బంది నవీన్, తదితరులు ఉన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న విప్

### క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్ గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మొహమ్మద్ సాజిదా బేగం కు రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహాయాన్ని చేసి మరోమారు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల విప్ ను కలిసిన సాజిదా బేగం ఆమె గోడును విప్ ముందు వెళ్ళబోసుకున్నారు. ఆమె పరిస్థితిని చూసి చలించిన విప్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ తెరాస నాయకులు బుధవారం ఆర్థిక సహాయాన్ని సాజిదా బేగంకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అమరావతి సిద్ధిరామిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, మల్లేష్ మల్లారెడ్డి, విండో వైస్ చైర్మన్ మద్ది స్వామి, ఉప సర్పంచ్ రామగల్ల బిక్షపతి, తెరాస గ్రామ అధ్యక్షులు నాయకులు కర్నాల మల్లేశం, చిన్నమద్ది సిద్ధిరాములు, కాసాల బాలా గౌడ్, గొల్ల మల్లేశం, మహమ్మద్ హాఫీస్, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో నగరాభ్యాస వర్గం



**బిచ్కుంద ప్రభాతవార్త**

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ బిచ్కుంద శాఖ ఆధ్వర్యంలో శ్రీ సద్గురు బండ అయ్యప్ప కళాశాలలో నగరభ్యాస వర్గం నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ప్రారంభమై నేటికీ 75 వసంతాలు పూర్తి చేసుకుంది అని చెప్పారు. అదేవిధంగా విద్యార్థి పరిషత్ ఈ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై అనేక రకాల కార్యక్రమాలను ఈ రాష్ట్రంలో చేపట్టుతుంది అని విద్యార్థి పరిషత్ విద్యారంగ సమస్యలతో పాటు ఈ దేశంలో ఏ విపత్కర పరిస్థితి వచ్చిన విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ముందుండి సేవ చేయడంలో నిమగ్నమైతారు అని తెలియజేశారు, ఈ దేశం కోసం బలిదానాలు ఆయన వ మహానుభావులన స్మరించుకుటు,, వారిని స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తుంది కాబట్టే ఈ దేశంలో విద్యార్థి పరిషత్ అంచెలంచెలుగా ఎదుగుతుంది అని చెప్పారు , కాశ్మీర్ లో ఉగ్రవాదులు విసిరినటువంటి సవాలను స్వీకరించి చలో లాల్ చౌక్ అనే ప్రాంతంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి లాల్ చౌక్ ప్రాంతాన్ని భారత భూభాగంలో భాగస్వామ్యం చేయడానికి విద్యార్థి పరిషత్ కార్యకర్తలు చేసినటువంటి కృషిని అని కొనియాడారు, అదేవిధంగా సేవ్ అస్సాం టుడే - సేవ్ ఇండియా టుమారో అనే నినాదాన్ని తీసుకొని బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అడ్డుకొని అస్సాం ని కాపాడుకున్నటువంటి చరిత్ర ఏబీవీపి ది ఈ విధంగా విద్యార్థి పరిషత్ దేశంలో అనేక రకాల సమస్యలపై పోరాడుతుంది లినూతన నగర అధ్యక్షులుగా సంగమేశ్వర్ సార్ నగర కార్యదర్శిగా నీరడి అనిల్ మహిళా కన్వీనర్ గా ప్రియాంక ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా శ్రీకాంత్ రెడ్డి ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా బాలకృష్ణ కన్వీనర్ గా సచిన్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రమోద్ గిరి సార్ విభాగ్ మహిళా కన్వీనర్ సారిక జిల్లా కన్వీనర్ కృష్ణ బిచ్కుంద వ్యవసాయ వెంకట్ జిల్లా హాస్టల్ కన్వీనర్ జగడం సాయిల విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనియన్ స్వర్ణోత్సవాలకు తరలిరావాలి




**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో , ఆర్మూర్ మండలం పిప్రి లో గ్రామ సభ నిర్వహించారు...ఈ సభకు యూనియన్ ఆర్గనైజర్ నజీర్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లిముత్తెన్నలి హాజరై మాట్లాడుతు మన యూనియన్ ఆవిర్భవించి డిసెంబర్ 10నాటికి 50 ఏళ్ళు అవుతున్న నేపథ్యంలో స్వర్ణోత్సవ సభ నిర్వహించాలని యూనియన్ నిర్ణయించిందని అన్నారు ఈ 50 ఏళ్లలో మన యూనియన్ అనేక పోరాటాలు నిర్వహించిందని అనేక విజయాలను సాధించిందని వివరించారు తొలుత ప్యాకర్ల సమస్యపై పోరాటాలు ప్రారంభమై తదనంతరం బీడీ పరిశ్రమలో పనిచేసే అన్ని కేటగిరీల కార్మికుల సమస్యలు బీడీలు చుట్టే కార్మికుల ఆకు తంబాకు వేతనాలు తదితర సమస్యలపై పోరాటాలు చేపట్టి డిమాండ్లను సాధించిందని అన్నారు బీడీ పరిశ్రమలో పని చేస్తున్నటువంటి బీడీలు చుట్టే కార్మికులు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ కూడా బీడీలు చేస్తున్నారని వారి పని దినాలు తగ్గి అత్యల్ప వేతనాలు పొందుతున్న నేపథ్యంలో వాళ్లకు నెలకు ప్రభుత్వం తరఫున పెన్షన్ ఇవ్వాలని పోరాడి జీవన భృతి సాధించామని ఆ జీవన భృతిని మిగతా కేటగిరీల కార్మికులందరికీ వర్తింపజేయాలని కోరుతూ ఆందోళనలు కూడా సాగిస్తున్నామని తెలిపారు ఈ నేపథ్యంలో 50 ఏళ్ల స్మృతుల్ని స్మరించుకొని భవిష్యత్ కార్యక్రమాలను మరింత సమరశీలంగా నిర్వహించుకునే వెలుగులో జరిగే స్వర్ణోత్సవ సభ డిసెంబర్ 10న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వేలాది మంది బీడీ కార్మికులతో నిర్వహించనున్న నేపథ్యంలో మన గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ %×ఖీఖ% నాయకులు మనోజ్ పద్మ సోనీ అఖిల లచ్చిమి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు



**పిట్లం ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అహర్నిశలు కృషిచేసిన జుక్కల్ ఎమ్మెల్యే ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే కు పిట్లం ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పట్టణ అధ్యక్షుడు గంగ ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం నాడు మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిట్లం మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన 30 పడకల ఆసుపత్రి కోసం నిధులు మంజూరు చేయడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.30 పడకల ఆసుపత్రి నిర్మించడం వల్ల ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుతాయని వైద్యం కోసం దూరప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. డిసెంబర్ మూడో తేదీన వైద్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయటం హర్షనీయమని అన్నారు.30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషిచేసిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుగుల శ్రీకాంత్. పట్టణ ఉపాధ్యక్షుడు ప్రసాద్. కోశాధికారి ఉప్పు విట్టల్. మండల కార్యదర్శి ప్రసాద్. వైశ్య సంఘం సలహాదారులు పద్మ రవి.గంగ అశోక్. గంగ విశ్వనాథ్. బెజుగం రవి.వైశ్య యూత్ ఉపాధ్యక్షుడు కపిల్ పాల్గొన్నారు.


## ఎంపీపీ ఆధ్వర్యంలో ఆసుపత్రి సలహా సంఘం సమావేశం



**బోధన్, నవంబర్30 ప్రభాతవార్త :**

బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ అధ్యక్షతన సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య తెలంగాణ లక్షంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగులు వేస్తున్నారని అన్నారు. మధుమేహం, బీపీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా నెలకు సరిపడు మందులను ఆశా వర్కర్లు వ్యాధిగ్రస్థుల ఇంటి వద్దకే తెచ్చి ఇస్తారని తెలిపారు. ఎమ్మెల్యే షకీల్ కృషితో ఆసుపత్రి మరమ్మతుల కొరకు 15 లక్షల రూపాయలు మంజూరు చేశారని, గ్రామస్తుల నిర్ణయం మేరకు పనులు చేపట్టాలని సూచించారు. వ్యాధిగ్రస్థులకు ఆసుపత్రి ఆవరణలో ఎన్.సి.డి.కిట్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ శరత్, ఏఎంసి చైర్మన్ విఆర్ దేశాయి, వైస్ చైర్మన్ షకీల్, సర్పంచ్ లు శంకర్, సాయరెడ్డి, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ జయశ్రీ, బోధన్ మండల తెరాస అధ్యక్షుడు నర్సయ్య, సొసైటీ చైర్మన్ రాజారెడ్డి, వైద్యాధికారి మధు సుధన్, పంచాయతీ రాజ్ ఏఈ సాయులు, భూమ్ రెడ్డి, యువజన నాయకులు మేడి రవి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి ధర్నా



**బోధన్,నవంబర్30 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పాషా, మాజీ ఎంపీపీ గంగా శంకర్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో రైతన్నల సమస్యల పరిష్కారానికై ధర్నా నిర్వహించి, నిరసన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ రద్దు చేయాలని, ఒకే విడతలో రైతు రుణమాఫీ చేయాలని, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని, గిరిజన రైతుల భూ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీ గా బయలుదేరి ఆర్డీవో రాజేశ్వర్ రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు మందర్న రవి, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దాము, యువజన అధ్యక్షుడు తలారి నవీన్, ప్రధాన కార్యదర్శి హరికాంత్ చారి, అసెంబ్లీ యువజన అధ్యక్షుడు ఫరాన్, జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్, బదు, వివిధ మండలాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్



**పోతంగల్ ప్రభాత వార్త**

పోతంగల్ మండల కేంద్రంలో మంగళవారం శ్రీలక్ష్మి నరసింహ మెడికల్, అనఘా మెడికల్ అధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిపి,షుగర్ గుండె సంబంధిత మరియు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఉచిత మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వొచ్చిన వైద్యునికి వైస్ ఎంపీపీ గంగాధర్ పాటిల్ షలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక బొలెరో వాహనం పట్టివేత



**మద్నూర్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని కుర్ల మంజిర నది నుండి రాత్రి వెళ్ళల్లో జోరుగా అక్రమ ఇసుక రవాణ కొనసాగుతుందని సమాచారం తో మద్నూర్ తహసీల్దార్ అనిల్ కుమార్ మంగళవారం రోజున రాత్రి కుర్ల మంజిరా నది నుండి వస్తున్న ఓ బులెరో ను మేనూర్ లో పట్టుకున్నారు. అనంతరం తహసీల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణ ఎవరైనా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఆయనతో పాటు మద్నూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ మరియు విఆర్ ఏ ఉన్నారు.

## అర్థిక సహాయం అందజేత



**ఎడపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని ఠాణకలాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి అయినా ఎన్ ఆర్ ఐ పొల్ద లలిత రఘుపతి రెడ్డి దంపతులు 50 వేల అర్థిక సహాయం బుధవారం అందజేశారు. విద్యార్థులకు నోట్ బుక్‌లతో పాటు ఇతర విద్యా బోధన సామాగ్రికై తమ వంతు సహకారం అందించే భాగ్యం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో పాటు , ఉపాధ్యాయులతో మా ట్లాడారు. అంతకు ముందు సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం



**బిక్కనూరు, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాద బీమా కార్డులను పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కొమురయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మంద నర్సింలు, శ్రీనివాస్, నర్సారెడ్డి,ధర్మయ్య, సిద్ధ రాములు,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాతను దర్శించుకున్న విద్యార్థులు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కామారెడ్డి జిల్లా కేంద్ర శివారులోని ఇల్చిపూర్ గ్రామ శివారులో ఉన్న సరస్వతి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చేత విద్యార్థులచే శ్లోకాలు చదివిపించి,తీర్థ ప్రసాదాలు అందజేసి విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాహేశ్వరి,గాయత్రి,సౌజన్యవిద్యార్థులు పాల్గొన్నారు.



# స్వామియే.. శరణం అయ్యప్ప

## వాడ వాడన అయ్యప్ప దీక్షలు



**కోటగిరి పోతంగల్, ప్రభాతవార్త**

భక్తులు కార్తీకమాసం నుండి దాదాపు మార్గశిర పుష్య మాసాల వరకు దృఢమైన నియమాలను ఆచరిస్తూ ఉంటారు. ఐహికమైన సౌఖ్యాలను పరిత్యజించడం, మధ్య, మాంస ధూపమపానాది వ్యసనాలకు దూరంగా ఉండడం, స్వామి చింతనలో స్వామి భక్తులతో సమయం గడపడం, సాత్విక జీవనం అవలంబించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు. వీరి దినచర్య తెల్లవారు ఝామున లేచి చన్నీటి స్నానం చేయడంతో మొదలవుతుంది. నల్లని వస్త్రాలు, తులసిమాల, నుదుట విభూదిపై గంధం బొట్టు ధరిస్తారు. దినంలో అధిక భాగం పూజ భజనాది కార్య క్రమాలలో గడుపుతారు. కటికనేల మీద పడుకొంటారు. అందరినీ "స్వామి" అని సంబోధిస్తారు. దుర్భాషణాలకు దూరంగా ఉంటారు. ఇలా ఒక మండలం (41రోజులు) పాటు నియమాలతో గడుపుతారు. ఇలా అయ్యప్ప స్వామి దీక్షకు ఒక స్పష్టమైన, కొంత క్లిష్టమైన విధానం రూపుదిద్దుకొంది. దీక్ష తీసుకోవాలనుకొనే భక్తుడు గురుస్వామి (ఆరు సార్లు మాల వేసిన సీనియర్ స్వామి) వద్దనుండి ఉపదేశంతో మాలను ధరిస్తాడు. మాలా ధారణ అనంతరం తన మనస్సునూ, శరీరాన్ని భగవంతునికి అంకితం చేయాలి. అందరినీ భగవంతుని రూపాలుగా భావించాలి. అయ్యప్ప శరణు ఘోషను విడువకూడదు. నిత్యం భజన కార్యక్రమంలో పాల్గొనాలి.

### అయ్యప్ప..


హిందూ దేవుడు, హరి హర పుత్రుడు.. హిందూ దేవతలలో ఒకరు. ఈయనను హరిహరసుతుడని, ధర్మశాస్త, మణికంఠుడని కూడా పిలుస్తారు. అయ్యప్ప పూజా సాంప్రదాయం అధికంగా దక్షిణ భారతదేశంలో ఉంది. అయ్య (విష్ణువు), అప్ప (శివుడు) అని పేర్ల సంగమంతో 'అయ్యప్ప' నామం పుట్టింది. మహిషి అనే రాక్షసిని చంపి అయ్యప్ప శబరిమలైలో వెలిశాడు. కేరళలోని శబరిమలై హిందువుల ప్రధాన యాత్రా స్థలాలలో ఒకటి. శబరిమలైలో అయ్యప్పను బ్రహ్మచారిగా పూజిస్తారు. శబరిమలైలోని ప్రధాన దేవాలయమే కాకుండా అనేక దేవాలయాలున్నాయి.

### శబరిమల..

దీక్ష స్వీకరించి నియమాలతో మండలం గడిపిన భక్తులు శబరిమలై యాత్ర చేస్తారు. ఈ దీక్ష స్వామి సన్నిధాన సందర్శనంతో ముగుస్తుంది. శబరిమల కేరళలోని పత్తినంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల ప్రాంతం క్రిందకు వస్తుంది. గుడి సముద్ర మట్టం నుంచి సుమారు 3000 అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు, 18 కొండల మధ్య కేంద్రీకృతమై ఉంటుంది. ఇక్కడికి యాత్రలు నవంబరు నెలలో ప్రారంభమై జనవరి నెలలో ముగుస్తాయి. జనవరి 14 వ రోజును ఆలయంలో మకర జ్యోతి దర్శన మిస్తుంది.

### ఎరుమేలి..

శబరిమలై యాత్ర "ఎరుమేలి"తో మొదలవుతుంది. ఎరుమేలిలో "వావరు స్వామి"ని భక్తులు దర్శించుకొంటారు. (అయ్యప్ప పులిపాలకోసం అడవికి వెళ్ళినపుడు అత నిని అడ్డగించిన ఒక దొంగ అనంతరం స్వామి సన్నిహిత భక్తునిగా మారాడు. అతడే వావరు స్వామి. "నన్ను దర్శించుకోవాలని వచ్చిన భక్తులు ముందుగా నిన్ను దర్శించ ుకొంటారు" అని అయ్యప్ప వావరుకు వరమిచ్చాడట. ఈ వావరు స్వామి ఒక ముస్లిం కులస్తుడు. ఈ వావరు ఇక్కడ కొలువున్నది కూడా ఒక మసీదులోనే) దర్శనానంతరం భక్తులు వావరుస్వామి చుట్టూ రకరకాల వేష ధారణతో నాట్యం చేస్తారు. ఈ ఎరుమేలి వద్ద ఉన్న "ధర్మశాస్త" ఆలయంలో అయ్యప్ప స్వామి ధనుర్బాణధారియై ఉంటాడు. ఇక్కడ వినాయకుడు కూడా కొలువై ఉంటాడు. ఈయనను "కన్నెమూల గణపతి" అని అంటారు.



ఇక్కడ భక్తులు కొబ్బరికాయ కొడతారు.

### పాదయాత్ర..

ఇక్కడినుండి భక్తుల పాదయాత్ర మొదలవుతుంది. పాదయాత్రకు రెండు మార్గాలున్నాయి. "పెద్ద పాదం" అనేది కొండలమధ్య దట్టమైన అరణ్యంలో ఉన్న కాలిబాట. ఇది ఎనభై కిలోమీటర్ల దారి. ఇక్కడికి కొద్ది దూరంలోనే అళదా నది ఉంది. ఈ నదిలో స్నానం చేసి భక్తులు నదినుండి రెండు రాల్లాని తీసుకు వెళతారు. ఆ రాల్లా "కళిద ముకుంద" వద్ద పడవేస్తారు. తరువాత యాత్ర ముందుకు సాగి కరిమలా కొండ చేరుకుంటారు. కరిమలా కొండ ఎక్కడము చాలా కఠినముగా ఉంటుందని భక్తులు చెబుతుంటారు.కరిమలా కొండ చేరుకునేందుకు ఎంత కష్టముగా ఉంటుందో ఎటవాలుగా ఉన్న కొండపై నుంచి కిందకు దిగుతుండగా కాలు వణుకుతుంటయాని, ఎక్కడ లోయలో పడిపోతామని కూడా భయపడకుండా "స్వామియే శరణం అయ్యప్పా" అంటూ వేడుకుంటే సాక్షాత్తు జ్యోతిస్వరుపుడు, హరిహరపుత్రుడైన ఆ అయ్యప్ప స్వామి పాదయాత్రలో దీక్ష తీసుకున్న స్వాములా రూపంలో వచ్చి భక్తులను సన్నిధానం వరకు తీసుకెళ్ళి దర్శనం ఇవ్వడంతోపాటు వారి కోరికలను కూడా తీరుస్తాడని వేదపండితులు అంటారు. అక్కడి నుండి పంబ నది చేరుకుని పంబలో స్నానం చేసిన తరువాత భక్తులు పెద్ద పాదంలో పడిన కష్టాలను మరచిపోవడంతోపాటు కొత్త ఉత్సాహంతో సన్నిధానానికి బయలుదేరుతారు. అక్కడే "పంబ" అనే గ్రామం కూడా ఉంది. ఇక్కడినుండి స్వామి సన్నిధానానికి ఏడు కిలోమీటర్ల దూరం. చిన్నపాదం మార్గంలో బస్సులు కూడా తిరుగుతాయి. బస్సులపై పంబానది వరకు చేరుకోవచ్చు. చివరి నాలుగు కిలోమీటర్లు మాత్రం కాలినడకన వెళ్ళాలి.

### సన్నిధానం..

భక్తులు పంబానదిలో స్నానం చేసి "ఇరుముడి"ని తలపై పెట్టుకొని అయ్యప్ప శరణు ఘోషతో "నీలిమలై" అనే కొండ మార్గం ద్వారా ప్రయాణిస్తారు. కన్నెస్వాములు (తొలిసారి దీక్ష తీసుకొన్నవారు) తమతో తెచ్చిన ఒక బాణాన్ని దారిలో "శరమ్ గుత్తి" అనే చోట ఉంచుతారు. ఇక్కడి నుండి అయ్యప్ప సన్నిధానానికి ఒక కిలో మీటర్ దూరం ఉంటుంది. సన్నిధానం వద్ద ఉన్న 18 మెట్లను "పదు నెట్టాంబడి" అంటారు. 41 రోజులు దీక్ష తీసుకొని ఇరుముడి ధరించి నవారు మాత్రమే ఈ మెట్లు ఎక్కేందుకు అర్హత కలిగి ఉంటారని కథనం. ఒక్కో మెట్టుకు ఒక్కో అధిష్టాన దేవత ఉంటుంది. సన్నిధానానికి, 18 మెట్లకు నమస్కరిస్తూ స్తోత్రాలు పఠిస్తూ మెట్లను ఎక్కుతారు. ఒక వేళ 41 రోజులు దీక్ష చేయకుండా "పదునెట్టాంబడి"ఎక్కినచో ఆయా భక్తుల కోరికలు తీరవని వేదపండితులు అంటారు. ఈ ఆలయంలో స్వామి కొలువైన సన్నిధానంలో "పానవట్టం"పైన అయ్యప్ప కూర్చుని ఉన్న భంగిమలో దర్శనమిస్తాడు. స్వామియే శరణం అయ్యప్ప స్వామి కూర్చున్న తీరు శివలింగాన్ని తలపిస్తుందని. ఒంపు తిరిగిన ఎడమచేయి మోహిని అవతారాన్ని







## ఉనికిని చాటుకునేందుకే కాంగ్రెస్ ధర్నా



**మోర్తాడ్, ప్రభాతవార్త**

మోర్తాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై ధర్నా చేయడం ఉనికిని చాటుకునేందుకు మాత్రమేనని మోర్తాడ్ ఎంపీపీ శివలింగు శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.. ఇప్పుడు ఈరవత్రి అనిల్ ఎన్నికల్లో పోటీ చేసినట్లయితే వార్డు మెంబర్గా ఎంపీటీసీగా జడ్పిటిసిగా కూడా గెలవరని సవాల్ చేశారు.. మోర్తాడ్ మండల కేంద్రానికి వస్తే మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టినట్టు చూపిస్తామన్నారు.. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నీ నియోజకవర్గ ప్రజలు దేవుడిలా భావిస్తారని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్వగృహానికి వచ్చినపుడు అభిమానంతో ప్రజలు తరలివస్తారని పేర్కొన్నారు.. మాజీ ప్రభుత్వ ఈరవత్రి అనిల్ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని , గత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు డిపాజిట్ కూడా రాలేదని అన్నారు.. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పై విమర్శలు చేస్తే నాయకులు కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు.

## విశ్వబ్రాహ్మణ కులవృత్తులను కాపాడుకుందాం



**బోధన్, నవంబర్30 ప్రభాతవార్త :**

విశ్వబ్రాహ్మణుల కుల వృత్తులను కాపాడుకుందాం అని విశ్వబ్రాహ్మణ మనుమయ బోధన్ పట్టణ అధ్యక్షుడు వడ్ల సతీష్ చారి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని విశ్వకర్మ సంఘ భవనంలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సతీష్ చారి మాట్లాడుతూ వేరే రాష్ట్రాల నుండి వచ్చి వస్తువులను నాసి రకంగా చేస్తూ, కులవృత్తులను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విశ్వబ్రాహ్మణ కులవృత్తులను కాపాడుకోవడానికి డిసెంబర్24న పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో విశ్వబ్రాహ్మణ కులవృత్తుల మహాగర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యావత్ విశ్వబ్రాహ్మణులు తరలివచ్చి మహాగర్జనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గణేష్, కోశాధికారి వడ్ల సాయిరాజ్, ఎడపల్లి అధ్యక్షుడు సూర్యకాంత్, రాజు, చారి, రామకృష్ణ, లాలయ్య, జనార్ధన్, రమణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పడగల్‌లో ఘనంగా ఆది మల్లన్న కళ్యాణ మహోత్సవం

**బాల్కొండ నవంబర్ 30 (ప్రభాతవార్త )**

వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో ఆది మల్లన్న కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న పడగల్ గ్రామస్తులు ప్రతి సంవత్సరం నవంబర్ నెల అనగా సత్తి మాసంలో ఆది మల్లన్న జాతరను ఐదు రోజులుగా గొప్పగా జరుపుకుంటారు. పడగల్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ :- మొదటి రోజు సిడే అనగా రథోత్సవం పల్లకిలో ఆదిదేవుడు మల్లేశ్వర స్వామి మాడలమ్మ, గొల్ల కేతమ్మ, దేవతమూర్తులను పల్లకిలో రథోత్సవం మల్లన్న గుట్ట సరౌండ్ గా తిప్పుకొని వచ్చి కళ్యాణ మహోత్సవం జరిపిస్తారు. మరుసటి రోజు పడగల్ గ్రామస్తులందరూ బోనాలతో నైవేద్యం సమర్పించి ఒక్కపొద్దున విడిచి బోనాల నైవేద్యాలను అంగరంగ వైభవంగా దేవునికి సమర్పించుకుంటారు. మరుసటి రోజు దేవుడు దేవతలకు నాగవల్లి జరిపి అగ్నిగుండాల దుమ్ముతారు. పడగల్ ఆది మల్లన్న జాతరకు పడగల్ చుట్టు గ్రామాల ప్రజలే కాకుండా నిర్మల్ జిల్లా, జగిత్యాల జిల్లా నుంచి అధిక భక్తులు దండోపతండాలుగా వచ్చి ముడుపులు, కానుకలు సమర్పించుకొని దేవునికి భక్తిశ్రద్ధలతో ముడుపులు చెల్లించుకుంటారని గ్రామ ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ పూజారి అడ్డు మల్లయ్య ఆలయ విశేషాలు దేవుని విశేషాలు తెలియజేశారు.

## తెయూ వీసీ దిష్టి బొమ్మ దగ్ధం




**డిచ్‌పల్లి ప్రభాతవార్త 30 నవంబర్**

తెలంగాణ విశ్వ విద్యాలయం లో ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విసి దిష్టిబొమ్మ దగ్ధం. తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రైవేట్ కళాశాలను యాజమాన్యాలు పేద విద్యార్థుల నుండి అధిక మొత్తంలో పరీక్షా ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే నియంత్రించాలని వైస్ ఛాన్సర్ రిజిస్టర్ కు విజ్ఞప్తిచేయడానికి ఏబీవీపీ విద్యార్థులు పరిపాలన భవనం రాగా డిచ్పల్లి పోలీసులు అడ్డుకొని నివారించారు. పోలీసులు విద్యార్థుల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పేద విద్యార్థులు దూరంగా ఉండేలా తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ వివరిస్తూ వ్యవహరిస్తూ ప్రైవేట్ కళాశాలకు వత్తాసు పలుకుతున్నారని విద్యార్థులు ఆరోపించారు. వెంటనే అధిక ఫీజులు తగ్గించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పరిపాలన భవనం ముందు నిరసనగా ఏబీవీపీ విద్యార్థులు వీసీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. యూనివర్సిటీకి వచ్చిన చైర్మన్ గారికి తమ సమస్యలున్నవించుకునేలా కోరగా ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ స్పందించారని విద్యార్థుల సమస్యలు తీరుస్తానని విద్యార్థుల అధిక ఫీజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు విరమించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ

**నిజాంసాగర్ నవంబర్ 30, ప్రభాతవార్త**

నిజాంసాగర్ మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామంలో బుధవారం వడ్ల పార్వతి కి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కును ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దపేదర్ రాజు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గున్కుల్ సింగల్ విండో చైర్మన్ వాజిద్ అలీ, నాయకులు దపేదర్ విజయ్ కుమార్,దపేదర్ ప్రకాష్, కాశయ్య, మాలిస్ రాజు,మహేందర్,సాయిలు, సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.



## చేపల వితరణ



**చందూర్ ప్రభాత వార్త:**

చందూర్ మండలం ఘనపూర్ గ్రామంలో బుధవారం రోజున మత్స్యశాఖ సహకార సంఘం ఆధ్వర్యంలో 21,600ల ఉచిత చేప పిల్లలను వితరణ చేశారు. అదేవిధంగా ఉచిత చేప పిల్లలు పంపినటువంటి ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి మరియు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి ఘనపూర్ గంగపుత్రులు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, రాములు, కిషోర్, అధ్యక్షులు తోకల లాలాబోయి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి లాలాబాయి, ఉపాధ్యక్షులు లింగ బోయి , పవన్, రాములు సాయిలు, నారాయణ, శేఖర్, వీరేశం గంగారం మరియు గంగపుత్ర సభ్యులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ



**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**

జక్రాన్ పల్లి మండలంలోని కలిగోట్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నేత ఆకుల రవి తండ్రి అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ వెంట , మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సొప్పరి వినోద్, భాస్కర్ రెడ్డి, భోజన్న , నరేష్ గంగాధర్ ,పోతన్న, అరుణ్ , లక్ష్మణ్, గణపతి, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కిటెక్చర్ బృందంతో ఎమ్మెల్యే బిగాల బిజీబిజీ



**(నిజామాబాద్ సిటీ – ప్రభాత వార్త)**

నిజామాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను హైదరాబాద్‌కు చెందిన ఆర్కిటెక్చర్ బృందంతో కలిసి ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా బుధవారం పరిశీలించారు. ఆర్యుబి వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను పపరిశీలించారు తిలక్ గార్డెన్ నవీకరిస్తున్నందున, ఆ స్థలాన్ని సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. ఖిల్లా రఘునాథ చెరువు వద్ద నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ పనులను పరిశీలించారు. వర్ని రోడ్, దుబ్బా స్మశాన వాటికల పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంట ఆర్కిటెక్టర్ వినోద్, మున్సిపల్ అధికారులు సాగర్,రషీద్, ఆర్ అండ్ బీ అధికారి ప్రవీణ్, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**నిజాంసాగర్ నవంబర్ 30, ప్రభాతవార్త**

నిజాంసాగర్ మండలంలోని బ్రహ్మన్ పల్లి గ్రామ శివారులోని అంజనాద్రి ఆలయం వద్ద బుధవారం ఆయా గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దపేదర్ రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోల్ల దుర్గా రెడ్డి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గైని విఠల్, సింగల్ విండో చైర్మన్ లు వాజిద్ ఆలీ, నర్సింహారెడ్డి,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రమేష్ గౌడ్,డిసిసిబి మాజీ డైరెక్టర్ మోహన్ రెడ్డి, ఒంటరి విఠల్ రెడ్డి,సర్పంచ్ లు బాలయ్య ,సంగమేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా సంతాన నాగమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**బోధన్,నవంబర్30 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణం ఏకచక్ర నగర్ లోని సంతాన నాగమ్మ మందిరం వార్షికోత్సవ వేడుకలను బుధవారం అలయ నిర్వాహకులు గుమ్ముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంతాన నాగమ్మ వార్షికోత్సవ ఉత్సవాలను అంగరంగ వైభవంగా చేపడుతున్నామని అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దూప్ సింగ్, రాజు, నారాయణ, సాయరెడ్డి, గంగాధర్, రవి, ఓంకార్, భక్తులు పాల్గొన్నారు.

